శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:49 సూర్యాస్తమయం - సా. 6:11 తిథి ఏకాదశి రా. 8:19 వరకు తరువాత ద్వాదశి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం మృగశిర సా. 6:07 వరకు తరువాత ఆరుద్ర యోగం వైధృతి మ. 1:57 వరకు కరణం వనిజ ఉ. 8:49 వరకు విష్టి రా. 8:19 వరకు వర్జ్యం రా. 2:26 నుండి తె. 4:01 వరకు దుర్ముహూర్తం ఉ. 8:20 నుండి ఉ. 9:05 వరకు రాహుకాలం ఉ. 9:39 నుండి ఉ. 11:05 వరకు యమగండం మ. 1:55 నుండి మ. 3:20 వరకు గుళికాకాలం ఉ. 6:49 నుండి ఉ. 8:14 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:13 నుండి ఉ. 6:01 వరకు అమృత ఘడియలు ఉ. 9:30 నుండి ఉ. 11:03 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:53 వరకు

e-paper

# ఈ -కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం



రిలేషన్‌షిప్‌లో కృతి సనన్.. మరోసారి బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి!

సినీ కబుర్లు

ఆదివారం | 9-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com

# ఢిల్లీ బాద్ షా..మోదీ..

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం.. 27 ఏళ్ల తర్వాత రాజధానిలో కాషాయ జెండా

ఢిల్లీ కోటపై కాషాయ జండా రెపరెపలాడింది. 27 ఏళ్ళ తర్వాత కమలం ఢిల్లీలో వికసించింది. భారీ ఓట్లశాతం తేడాతో భారతీయ జనతా పార్టీ విజయం కైవసం చేసుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్నా ఇంతకాలం ఢిల్లీలో కేజ్రీవాల్ కమలం నేతలకు కంట్లో నలుసులా తయారయ్యాడు. దీంతో భాజాపా వ్యూహ బృందం ఎలాగైనా ఢిల్లీలో పాగా వేయడానికి గతేడాది నుంచే పక్కా వ్యూహంతో ముందుకు పోయింది.



**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 08 : ఆమ్ ఆద్మీ పార్టీలోని అసంతృప్త నేతలకు గాలం వేయంతో పాటు అందివచ్చిన అన్ని అవకాశాలను ఉపయోగించుకుంది. దీనికి తోడు లిక్కర్ కేసులో కజ్రీవాల్‌కు అంటుకున్న మరక విషయంలో కమలం నేతలు ఢిల్లీ నలువైపులా ప్రచారం హోరెత్తించారు. ఆమ్ ఆద్మీ పేరుతో కామన్ మ్యాన్‌ను.. మీలో ఒకడినంటూ అనూహ్యంగా (మిగతా 2 వ పేజీలో)

- ఢిల్లీకోటపై రెపరెపలాడిన కమలం..
- కేజ్రీవాల్‌కు కోలుకోలేని దెబ్బ...
- పోస్టల్ బ్యాలెట్ నుంచే వెనుకబడ్డ కేజ్రీవాల్.
- నెరవేరని హామీల కారణంగా ఓటర్లలో నిరాశ.
- భారీ ఓట్ల తేడాతో భారతీయ జనతా పార్టీ విజయం.
- కేజ్రీవాల్‌ను ఓడించడమే బీజేపీ వ్యూహంలో ప్రధాన లక్ష్యం.
- లిక్కర్ కేసు, అవినీతి ఆరోపణలను బీజేపీ ప్రచారంగా మలచిన తీరు.
- వరుసగా మూడు పర్యాయాలు గెలిచి సీఎం అయిన కేజ్రీవాల్ ఓటమి.
- న్యూఢిల్లీ నుంచి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ స్వల్ప మెజార్టీతో గెలుపు.
- కాంగ్రెస్‌పై ఆధారపడటమే కేజ్రీవాల్ వ్యూహపరమైన తప్పిదం.
- 13 రౌండ్ల కౌంటింగ్ అనంతరం 1,444 ఓట్ల తేడాతో ఓటమి.
- లిక్కర్ స్కాం, నిధుల దుర్వినియోగం ఆరోపణలు తీవ్ర ప్రభావం.
- కాంగ్రెస్ పూర్తిగా పతనమవగా, ఆప్ భవిష్యత్తు ప్రశ్నార్థకం.
- కేజ్రీవాల్‌పై విచారణలు, పార్టీ అంతర్య కలహాలు పెరిగే అవకాశం.





## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన డిప్యూటీ సీఎం భట్టి

- తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం విజ్ఞప్తి
- కేంద్రానికి గతంలో రాసిన లేఖలు అందజేత
- కార్పొరేషన్‌ల ఋణ పునర్వ్యవస్థీకరణపై మార్గదర్శకాలు జారీ చేయాలన్న విజ్ఞప్తి
- వెనుకబడిన జిల్లాల నిధుల విడుదలకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కోరింది

ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె నివాసగృహంలో శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. రాష్ట్రానికి కేంద్రము నుంచి వివిధ అంశాల్లో రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను సైతం ఆమెకు అందజేశారు.

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 08 : వివిధ కార్పొరేషన్‌ల ఋణ పునర్వ్యవస్థీకరణ ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 4. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రంగా ప్రయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. (మిగతా 2 వ పేజీలో)

## ‘ఆప్’ నుంచి ఢిల్లీ ప్రజలకు

# విముక్తి దొరికింది

- ఢిల్లీ ప్రజలకు పండుగ లాంటి రోజు: ప్రధాని మోదీ
- బీజేపీ విజయం సందర్భంగా హెడ్‌క్వార్టర్స్‌లో సంబరాలు
- ఢిల్లీని అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి
- షార్ట్‌కట్ రాజకీయాలకు ప్రజలు గట్టి షాక్
- ఆమ్‌ఆద్మీ పార్టీ అవినీతిలో మునిగిపోయిందని ఆరోపణ
- యమునా నదిని కాలుష్య కోరల నుంచి రక్షిస్తాం
- కాగ్ రిపోర్టు తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే బయటపడతాం
- ఆప్ ఓటమితో అన్నా హజారే సంతోషిస్తున్నారని మోదీ వ్యాఖ్య



ఢిల్లీ ప్రజలకు ఈరోజు పండుగ లాంటిదని,ఆప్ నుంచి వారికి విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా శనివారం(ఫిబ్రవరి 8) సాయంత్రం బీజేపీ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన సంబరాల్లో మోదీ పాల్గొన్నారు.

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 08 : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు (మిగతా 2 వ పేజీలో)




## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

### బీజేపీకి అభినందనలు

- ఆప్ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్
- స్వలాభం కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవే లక్ష్యమని స్పష్టం
- బీజేపీ గూండాగిరికి ఎదురొడ్డి పోరాటం కొనసాగిస్తాం




## ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చారు

- ఢిల్లీ గల్లీలో దుర్గంధం చూస్తే అన్నం కూడా తినలేం
- ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఈ తీర్పునిచ్చారు
- తొందర్లోనే తెలంగాణలో కూడా ఢిల్లీ తీర్పే రాబోతుంది
- ఎంపీ ఈటెల రాజేందర్




## మోదీకి అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే

- ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్‌కు గుండుసున్న తీసుకొచ్చారు
- తెలంగాణలో ఏడాదికే కాంగ్రెస్ దగాకోరు నైజం బయటపడింది
- పట్నం మహేందర్ రెడ్డి వెన్నుపోటు తోనే మెతుకు ఆనంద్ ఓటమి
- బీఆర్ఎస్‌లో నిజమైన కార్యకర్తలు, నాయకులే మిగిలారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




## ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ మేధోమధనం

### తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహంపై బీజేపీ సమీక్షా సమావేశం

- పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం లక్ష్యంగా ప్రచార కార్యాచరణ
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని బీజేపీ
- ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలపై హర్షం, డబుల్ ఇంజిన్ సర్కారుపై విశ్వాసం
- తెలంగాణలో బీజేపీ బలపడుతోందని, భవిష్యత్తులో అధికార లక్ష్యమని కిషన్ రెడ్డి
- ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు
- ప్రచార వ్యూహాలపై చర్చ, ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యంగా బీజేపీ నేతల ప్రణాళిక




## ఢిల్లీ ఆప్‌ను ఊడ్చిపారేశాం..

- ఢిల్లీ మాదే... తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావే...
- దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేయబోయేది బీజేపీనే
- తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ గెలుచుకుంటుంది
- మోదీ పాలన కోసమే ఢిల్లీ ప్రజలు ఆప్‌ను తిరస్కరించారు
- తెలంగాణలో బీజేపీకి మద్దతుగా ఓటేయాలని పట్టభద్రులకు పిలుపు





## ‘హ్యాట్రిక్’ టైటిల్‌పై సన్‌రైజర్స్ గురి

# ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ మేదోమధనం

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 08 : తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ వ్యూహరచనలో నిమగ్నమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ హోటల్‌లో కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అభ్యర్థులు, కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ , బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహ రచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. పార్టీ ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ఎండగడుతూ, కాంగ్రెస్ సర్కారు మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. బీజేపీ పదాధికారుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు పార్టీ నేతలకు కీలక సూచనలు చేశారు.



అదేవిధంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు చూస్తున్నాం. ఎవరు ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి సానుకూలంగా ఉన్నాయి. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో స్వతంత్రంగా అధికారంలోకి వస్తాం. కేరళ, తమిళనాడులో కూడా బిజెపి బలం పెరిగింది. అదే దిశగా కృషి చేసి తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ చైతన్యంగా ఆలోచించి ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ భేటీ అనంతరం బీజేపీ పదాధికారుల సమావేశం కూడా జరిగింది. ఇందులో ప్రచార వ్యూహాలు, తదితర అంశాలపై చర్చించారు. పార్టీ నేతలు బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## ఢిల్లీ బాద్ షా..మోదీ..

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. కామన్ మ్యాన్‌ను అంటూ అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓటమిపాలయ్యారు.. దీనికి తోడు ఢిల్లీ సీఎంగా ఉంటూ.. భారతదేశ రాజకీయాల్లో బీజేపీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించాలనే ప్లాన్‌లో తప్పటడుగులు వేశారు.. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు.

> ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ,షాల ద్వయం పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పై స్వల్ప తేడాతో అనూహ్యంగా ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. కేవలం తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని అతి ధీమాకు పోయి ప్రచారం చేసిన కేజ్రీవాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం ఆప్‌కు తేరుకోలేని దెబ్బగా చెప్పుకోవాలి.

ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజ్రీవాల్‌ను ఓడించాలని మోదీ టార్గెట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టార్గెట్ ఫిక్స్ చేసి మరీ కేజ్రీవాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. ఆప్ అధినేత దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో బీజేపీని ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేశారని చెప్పవచ్చు. తీవ్ర వ్యాఖ్యలతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. మోదీపై పరుష పదజాలంతో విమర్శలు గుప్పించేవారు. అంతేగాకుండా ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్‌ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కాంగ్రెస్‌కున్న సాంప్రదాయ ఓటు విషయాన్ని కేజ్రీవాల్ మర్చిపోయారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంతమాత్రంగానే ఉందని ,ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజ్రీవాల్ వ్యూహం రచించారు.. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ఆలోచనను ఆచరణలో పెట్టడానికి ఈ ఎన్నకలను ఆయన ప్రామాణికంగా తీసుకున్నారు.దీంతో బీజేపీ వ్యూహకర్తలు కేజ్రీవాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. బీజేపీ నాయకత్వం లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం వచ్చిన ఫలితాలను చూస్తే అర్థమవుతోంది...

### పోస్టల్ బ్యాలెట్ మొదలు..

విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజ్రీవాల్ వెనుకబడ్డారు.ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజ్రీవాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజ్రీవాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజ్రీవాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజ్రీవాల్



దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజ్రీవాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజ్రీవాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో 1444 ఓట్లతో విజయం సాధించారు.

### కాబోయే ఢిల్లీ సీఎం పర్వేష్ వర్మ...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారీ మెజార్టీతో గెలుపు ను కైవసం చుసుకున్న బీజేపీ క్యాడర్ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమి సంపూర్ణమైపోయింది. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ఏకంగా ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన వ్యక్తి ఎవరా అని ఇప్పుడంతా ఆరా తీస్తున్నారు. కాబోయే ఢిల్లీ సీఎం పర్వేష్ వర్మ అనడంతో ఈయన పేరు ప్రస్తుతం దేశమంతటా హాట్ టాపిక్‌గా మారింది.

> ఇదిలా ఉంటే న్యూఢిల్లీలో ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌ను ఓడించి సీఎం అభ్యర్థి రేసులో పర్వేష్ వర్మ పేరు ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వచ్చింది. కేజ్రీవాల్‌కే చుక్కలు చూపించిన ఇతడెవరా అంతా ఆరా తీస్తున్నారు.ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేష్ సాబిబ్ సింగ్ వర్మ. జాట్ కుటుంబానికి చెందిన ఈయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేసి 2013లో రాజకీయ జీవితం మొదలుపెట్టాడు. బీజేపీ తరపున 2013 నుంచి 2014 మధ్య మెహ్‌రౌలి నియోజకవర్గంలో గెలిచి ఢిల్లీ అసెంబ్లీ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాడు. తర్వాతి ఏడాదే పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 2 లక్షల 68 వేల పైచిలుకు ఓట్లు సాధించి రికార్డు మెజార్టీతో పార్లమెంటులో అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఓటమనేదే ఎరుగకుండా తన రికార్డును తానే బద్దలు కొడుతూ 2019, 2024 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికవుతూ వస్తున్నాడు.

ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కే చెమటలు పట్టించిన పర్వేశ్ వర్మ తన రాజీకయ జీవితంలో ఎప్పుడూ ఓటమనేదే ఎరుగరు. తాజాగా న్యూ ఢిల్లీలోనూ అదే రికార్డు రిపీట్ చేశారు. రాజకీయ విశ్లేషకుల అంచనాలు నిజం చేస్తూ న్యూఢిల్లీలో ఆప్ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించి పీడ కలను మిగిల్చారు. అంతేగాక జంగ్‌పురాలో ఆప్ అగ్రనేత మనీష్ సిసోడియా బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో పరాజయం పాలయ్యారు. కల్కాజీలో సీఎం ఆతిషీ గెలుపు ఒక్కటే ఆప్ పార్టీకి ఊరటనిచ్చే అంశం. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా ప్రభావం చూపించలేకపోయింది. వరసగా మూడోసారి ఘెర ఓటమిపాలై చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఇక కేజ్రీవాల్‌పై గెల్చిన పర్వేశ్ వర్మనే ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం దాదాపు ఖరారైందనే ప్రచారం జరుగుతోంది.

### 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ లో అధికారాన్నికైవసం చేసుకున్న బీజేపీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో. దేశ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. దేశ రాజధానిలో జెండా ఎగురవేయాలనే బీజేపీ 27 ఏళ్ల కల ఎట్టకేలకు ఈసారి నెరవేరిందని సంబరాలు చేసుకున్నారు.మరోవైపు, ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. సీఎం రేసులో కొన్ని పేర్లు వినిపించినప్పటికీ... చివరిగా పర్వేశ్ వర్మ సీఎం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

### సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు..

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. తన మాజీ శిష్యుడు అరవింద్ కేజ్రీవాల్ అధికార దాహమే ఆమ్ ఆద్మీ పార్టీని ముంచేసిందని విమర్శించారు. ఆప్ ఎదుర్కొంటున్న ప్రస్తుత దారుణ పరాభవానికి ముమ్మాటికీ కేజ్రీవాల్ వైఖరే కారణమని మండిపడ్డారు. అవినీతి రహిత పాలన అందిస్తానని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్.. అటుపై అధికార దాహంతో చేసిన పనులతో ఢిల్లీ ఓటర్లు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని పేర్కొన్నారు.మూడు పర్యాయాలు ఢిల్లీ సీఎం సీటులో కూర్చున్న కేజ్రీవాల్ పై ఢిల్లీలోనే కాదు దేశవ్యాప్తంగా అవినీతి ఆరోపణలు వచ్చాయని అన్నా హజారే గుర్తుచేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో స్కాం ఆరోపణలు కేజ్రీవాల్ తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీకి మచ్చగా మారాయని చెప్పారు. అందుకే ఢిల్లీ ఓటర్లు కేజ్రీవాల్ ను ఓడించారని అన్నా హజారే చెప్పుకొచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించిన అన్నా హజారేకు మద్దతుగా కేజ్రీవాల్ తన ఉద్యోగాన్ని వదులుకుని మరీ వెంటనడిచారు. అన్నా హజారేకు శిష్యుడిగా అవినీతిపై పోరాడారు. ఆ తర్వాత ఉద్యమాన్ని తన చేతుల్లోకి తీసుకుని దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి తొలి ఎన్నికల్లోనే చెప్పుకోదగ్గ స్థానాలను గెల్చుకుని కాంగ్రెస్ సాయంతో సీఎం సీట్లో కూర్చున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ తీసుకున్న పలు నిర్ణయాలపై రాజకీయంగా విమర్శలు వ్యక్తం కావడం, లిక్కర్ స్కాంలో జైలుపాలవడం తదితర కారణాలు ఆప్ ను ఓడించాయని అన్నా హజారే అభిప్రాయపడ్డారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆప్ ఘోర ఓటమి చెందింది.


### ఆమ్ ఆద్మీ అప్ అండ్ డౌన్స్‌ను ఒక్కసారి పరిశీలిస్తే...

> ఆమ్ ఆద్మీ పార్టీ మొదట్లో సామాన్య జనాల పార్టీగా అందరి ఆమోదంతో బయటకు వచ్చింది. ఆ క్రేజ్‌తో కేజ్రీవాల్ తన వ్యక్తిగత జీవితాన్నిమార్చకుని 'ఆమ్ ఆద్మీ' నినాదంతో అతి సాధారణంగా జీవితాన్ని ప్రారంభించాడు.. కాటన్ చొక్కా, చిన్న ఫ్లాట్, చౌకైన కారులో బయట ప్రజలను ఆకర్షించారు. కాలక్రమేణా ప్రజల్లో ఆదరణ చూరగొన్నారు. కానీ కేజ్రీవాల్ వరుసగా విజయాలు సాధించి అధికారంలోకి రావడంతో ఆయన దిశ పక్కదారి పట్టింది. కోట్ల రూపాయల విలాసవంతమైన షీష్ మహల్ నిర్మాణం సహా అనేక అంశాలు ఆయనపై ఓటర్లలో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్య ప్రజల కోసం పనిచేయాలని ఆశించారు. కానీ జరిగిన వరుస పరిణామాలు ఆప్‌పై తీవ్ర వ్యతిరేకతను పెంచాయి.

దీనికి తోడు లిక్కర్ స్కాం కేసు విషయంలో ఆయన పేరు వెలుగులోకి వచ్చిన తర్వాత ఈ కేసు విషయంలో ఆయన మాటలతో కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ, చేతల్లో మాత్రం వ్యత్యాసం కనిపించింది. మద్యం బాటిళ్లపై 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' అనే కొత్త విధానం తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం ఢిల్లీని మద్యపాన ప్రియుల నగరంగా మారుస్తోందన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రజల్లో క్రమంగా పార్టీపై ముఖ్యంగా సామాన్య జనంలో నమ్మకం సడలిపోయింది. యమునా నదిని శుభ్రపరుస్తానని ఆయన పదే పదే హామీ ఇచ్చినప్పటికీ, నది మాత్రం కలుషితంగానే ఉంది. ఆప్ 2015 మ్యానిఫెస్టోలో ఈ నదిని 100% శుభ్రపరుస్తామని హామీ ఇచ్చారు, కానీ అది నెరవేరలేదు. కేజ్రీవాల్ అనేక వాగ్దానాలు చేశారు. కానీ వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారు. ఇవి ఓటర్లలో ఆయన విశ్వసనీయతను దెబ్బతీశాయి.

## ..ఢిల్లీ ప్రజలకు విముక్తి దొరికింది

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు.'ఈ విజయంతో ఢిల్లీలో చరిత్ర సృష్టించాం. హర్యానా,మహారాష్ట్రలో గెలిచి రికార్డు సృష్టించాం. ఢిల్లీని ఇక అభివృద్ధి బాటలో నడిపిస్తాం.మీ ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం.ఢిల్లీ ప్రజల అభివృద్ధికి మోదీ గ్యారెంటీ. ఢిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు వారికి తిరిగి ఇస్తాం. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలే విజేతలుగా నిలిచారు. మీ విశ్వాసాన్ని అభివృద్ధిలో తీసుకొస్తాం.ఢిల్లీ అనేది మినీ ఇండియా. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఢిల్లీ వేగంగా అభివృద్ధి చెందుతుంది. షాట్‌కట్ రాజకీయాలకు ప్రజలు షాకిచ్చారు. నేను పూర్వాంచల్ నుంచి ఎంపీగా ఉన్నందుకు గర్వపడుతున్నా. దేశ ప్రజలు ఎన్డీఏపై విశ్వాసం చూపిస్తున్నారు. చాలా స్టేట్‌లలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చింది అవినీతికి వ్యతిరేకంగా పార్టీ పెట్టి ఆమ్‌ఆద్మీపార్టీ నేతలు అవినీతిలో మునిగిపోయారు. కాంగ్రెస్ పార్టీ అయితే వరుసగా మూడోసారి సున్నా సాధించింది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలను మిత్రులు కూడా గమనించింది. యమునా నదిని కాలుష్య కోరల నుంచి రక్షిస్తాం. ఢిల్లీ తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కాగ్ రిపోర్టు బయటపెడతాం. కాంగ్రెస్‌కు ఓటములలో మెడల్ ఇవ్వొచ్చు. కాంగ్రెస్ నిజ స్వరూపం ఇండియా కూటమి పార్టీలకు అర్థమైంది. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎంతో పోరాడారు. ఆప్ ఓటమితో అన్నా హజారే కూడా ఎంతో సంతోషిస్తున్నారు'అని మోదీ పేర్కొన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన డిప్యూటీ సీఎం భట్టి

(మొదటి పేజీ తరువాయి)



ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం పైన చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ కోరుతూ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## మోదీకి అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే

**ఈ-కబురు, హైదరాబాద్**



ఫిబ్రవరి 08 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మరోసారి ధ్వజమెతారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. ఐరన్‌లెగ్ ముఖ్యమంత్రి రేవంత్.. ఢిల్లీ పోయి కాంగ్రెస్‌కు గుండుసున్న తీసుకొచ్చిండని విమర్శించారు. మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ పతనాన్ని రేవంత్ ప్రారంభించి.. ఢిల్లీలో ముగించాడని తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే రోజుల్లో ఇంకా రేవంత్ దాన్ని కొనసాగిస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.'రాహుల్ గాంధీ దేశంలో బీజేపీని గెలిపించి వస్తున్నాడు. ఈ దేశంలో నరేంద్ర మోదీకి, బీజేపీకి అతిపెద్ద కార్యకర్త రాహుల్‌గాంధీనే. కాంగ్రెస్‌ను ఓటేస్తే రైతుబంధుకు చరమగీతం అని కేసీఆర్ ముందే చెప్పారు. ఆయన హెచ్చరించినట్లే జరగింది. తెలంగాణ ప్రజల తిడుతున్నతిట్లు రేవంత్ వింటే తట్టుకోలేడు. ఏడాది లోపే కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారు. పట్నం మహేందర్ రెడ్డి వెన్నుపోటు కారణంగానే మెతుకు ఆనంద్ ఓడిపోయాడు. మోసగాళ్లంతా పార్టీ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు నికార్సైన కార్యకర్తలు, నాయకులు మాత్రమే ఉన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ రేవంత్ రెడ్డి సూచనలతోనే సభ నడిపిస్తున్నాడు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మైక్ ఇవ్వడం లేదు. ప్రజా పాలన అని చెప్పుకునే రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మైకివ్వడానికి వణికిపోతున్నాడు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫుట్ బాల్ ఆడుతున్నారు' అని కేటీఆర్ ఆరోపించారు.

## ఢిల్లీ ఆప్‌ను ఊడ్చిపారేశాం...

**ఈ-కబురు, హైదరాబాద్**



ఫిబ్రవరి 08 : అక్రమ దందాలకు పాల్పడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు చీపురును ఛీ కొట్టి ఊడ్చిపారేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమర్ వ్యాఖ్యానించారు. "ఢిల్లీ మాదే... తెలంగాణసహా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయబోయేది బీజేపీనే... ఇక్కడ 3 ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోబోయేది కూడా బీజేపీనే"అని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లో మీడియాతో, అనంతరం ట్విట్టర్ ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "చీపురుతో ఛీ కొట్టారు. చేతిని చిదిమేశారు. కమలాన్ని వికసింపజేశారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బీజేపీతోనే మనసంతా, ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీతోనే మేమంతా అని చాటిచెప్పిన ప్రజలకు క్రుతజతలు"అని తెలిపారు. అక్రమ దందాలతో, అక్రమాలతో జైలుకు పోయిన నాయకుడు మాకొద్దు... నీతివంతమైన మోదీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారు. అందుకే చీపురుతోనే ఆప్ పార్టీని ఊడ్చి పారేశారు. వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఢిల్లీ ప్రజలు బీజేపీకే పట్టం కట్టారు. తెలంగాణసహా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం త్వరలోనే రాబోతోంది. ఇకపై ఢిల్లీ పీఠం మాదే... త్వరలోనే తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లు కూడా బీజేపీ పరమే కాబోతున్నయ్. ఎందుకంటే ప్రశ్నించే పార్టీ బీజేపీ. ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావుల పక్షాన పోరాడేది బీజేపీ, ఢిల్లీలో మేధావులంతా ఎట్లయితే బీజేపీని ఆదరించారో... తెలంగాణలోని మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులంతా ఆలోచించుకుని బీజేపీకి ఓటేయాలని కోరుతున్నా..."అని పేర్కొన్నారు.



# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం..

## బీజేపీకి అభినందనలు : అర్వింద్ కేజ్రీవాల్

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 08 : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును తాము గౌరవిస్తున్నామని, ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీకి అభినందనలు తెలియజేస్తున్నానని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆయన తొలిసారి స్పందించారు. తాను స్వలాభం కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవ చేసేందుకు వచ్చానని అన్నారు.ఇన్నాళ్లుగా తాము బీజేపీ గూండాగిరిని ఎదిరించి పోరాడామని, ఇక ముందు కూడా ఢిల్లీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని కేజ్రీవాల్ చెప్పారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆప్ సీనియర్ నాయకులంతా ఊహించని రీతిలో ఓటమి పాలయ్యారు. సీఎం అతిషి మాత్రం చావుతప్ప కన్ను లొట్టపోయినట్టు స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు.

ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు బీజేపీ దాదాపుగా 47 స్థానాలను కైవసం చేసుకుంది. ఆప్ కేవలం 23 స్థానాలకే పరిమితం అయ్యింది. ఇక కాంగ్రెస్ పార్టీ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఈసారి కూడా ఖాతా తెరువలేదు. అయితే ఎన్నికల ఫలితాలపై ఎన్నికల సంఘం అధికార ప్రకటన చేయాల్సి ఉంది.



## బీసీలను అణిచివేసేలా

# రేవంత్ సర్కార్ కుట్ర

## బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్

**ఈ-కబురు,శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 08 : తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అణిచేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ అన్నారు. బీసీలను తగ్గించి చూపిస్తూ రిజర్వేషన్లు అందకుండా చేసేలా రేవంత్ ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని కుట్ర పూరితంగా బీసీలను తగ్గించి ఓసీలను పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని జనం మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కుల గణన అంతా తప్పుల తడకే అని కొట్టిపారేశారు. సగం మంది ఇండ్లకు అసలు కుల గణన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ పై బీసీలంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసి చూపించారని, రేవంత్ సర్కార్ మాత్రం అన్ని వర్గాలకు మొండి చేయి చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## హైకోర్టుకి చేరిన తీన్మార్ మల్లన్న

# పంచాయతీ



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 08 : తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసేలా ఆదేశాలివ్వాలని.. హైకోర్టులో పిటిషన్ . ఈమేరకు పిటిషన్ వేసిన సిద్ధిపేటకు చెందిన అరవింద్ రెడ్డి అనే లా స్టూడెంట్ . ఇటీవలో ఒక ఈవెంట్‌లో ఓ వర్గాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు..తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేయాలని పోలీసుల్ని ఆశ్రయించిన అరవింద్. పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో.. హైకోర్టు మెట్లెక్కిన లా స్టూడెంట్.. దీనిని విచారించిన న్యాయస్థానం..

దీనిపై వివరణ ఇవ్వాలని పోలీసులకు ఆదేశం. అనంతరం తదుపరి విచారణను ఈనెల 21వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు

## శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన

# భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు

### జర్నలిస్టుల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు : టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి





**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 08 : శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కృషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం ఉదయం టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కల సహకారం దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి.ఖదీర్, జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చారు'

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 08 : ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అక్కడ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

ఈరోజు(శనివారం) ఈటెల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడుతూ.. ఇది ఢిల్లీ ప్రజల స్పష్టమైన తీర్పు అని తేల్చిచెప్పారు.ఢిల్లీ గల్లీలో దుర్గంధం చూస్తే అన్నం కూడా తినలేం. ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఈ తీర్పునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి 400 సీట్లు ఇవ్వనందుకు ప్రజలు బాధపడుతున్నారు.

అందుకే ఆ తర్వాత జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం అందిస్తున్నారు ప్రజలు. ఢిల్లీలో కేజ్రీవాల్ బాగుపడ్డాడు తప్ప.. పేద ప్రజల బతుకులు మారలేదు. గల్లీ గల్లీలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేశారు. ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌ది. లిక్కర్ స్కాం తో ఢిల్లీ ప్రజలు తలదించుకున్నారు. ఢిల్లీ ప్రజల చేతిలో కేజ్రీవాల్, సిసోడియాలు చావుదెబ్బ తిన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదు.అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసే సత్తా మోదీకే ఉందని ప్రజలు నమ్ముతున్నారు. తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలన చూశాక వారికి పొరపాటున కూడా ఓటేయొద్దని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అతి తక్కువ కాలంలో వ్యతిరేకత మూటగట్టుకుంది. తొందర్లోనే ఢిల్లీ తీర్పు తెలంగాణలో రాబోతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలపై బీజేపీ మాత్రమే కొట్లాడుతుందని ప్రజలు నమ్ముతున్నారు' అని ఈటెల పేర్కొన్నారు.




# సిసి రోడ్డు నిర్మాణ పనులను అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 08 : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం తెల్లవారుజాము వరకు అక్కడే ఉండి నిర్మాణ పనులను పరిశీలించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో 93.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. పనులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ గోకుల్ ప్లాట్స్ కాలనీలో 93.50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. గోకుల్ ప్లాట్స్ కాలనీలో పూర్తిస్థాయి మౌలిక వసతులను కల్పించి కాలనీ దశ దిశను మార్చామని అన్నారు. కాలనీలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను సైతం త్వరితగతిన పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలం అందుబాటులో ఉండే విధంగా పనులు చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ప్రశాంత్, నాయకులు బ్రిక్స్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, కుమార్ లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# మళ్లీ పైకి లేచిన పసిడి!

దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు నేడు స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 79,450, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,670 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.86,820 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,960 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.160, రూ.150 చొప్పున పెరిగాయి. చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 79,450 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,670 వద్ద కొనసాగుతున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ. 99,500 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి.

# సోలార్ విద్యుత్ ఏ100 గిగావాట్లు

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటన.. రెండేళ్లు ఆలస్యంగా లక్ష్యం చేరిక



సోలార్ విద్యుదుత్పాదన సామర్థ్యంలో భారత్ కీలక మైలురాయిని అధిగమించింది."గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీజీ దార్శనిక నాయకత్వంలో భారత్ చరిత్రాత్మక 100 గిగావాట్ల సోలార్ సామర్థ్యాన్ని సాధించింది. పరిశుద్ధమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్ కోసం విశ్రమించని మా అంకిత భావానికి ఇది నిదర్శనం"అని నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రి ప్రహ్లాద్ జోషి ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ పెట్టారు. 2022 నాటికి 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని కేంద్ర సర్కారు లక్ష్యాన్ని విధించుకోగా, ఇందులో 100 మెగావాట్లు సోలార్ ద్వారా సమకూర్చుకోవాలన్నది ప్రణాళిక.

కానీ, కరోనా విపత్తు, ఆ సమయంలో లాక్‌డౌన్‌లతో లక్ష్యం చేరిక రెండేళ్లు ఆలస్యమవడం గమనార్హం. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని మోదీ సర్కారు లక్ష్యంగా నిర్దేశించుకుంది. "సోలార్ ప్యానెళ్లు, సోలార్ పార్కులు, రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులు విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి. ఫలితమే నేడు భారత్ 100 గిగావాట్ల సోలార్ ఇంధన లక్ష్యాన్ని సాధించింది. పర్యావరణ అనుకూల ఇంధనంలో భారత్ స్వీయ సామర్థ్యాలపై ఆధారపడడమే కాకుండా, ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపిస్తోంది"అని ప్రహ్లాద్‌జోషి పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ప్రతి ఇంటికి శుద్ధ ఇంధనాన్ని అందిస్తుందన్నారు.

### పదేళ్లలో చేరిక

2014 నాటికి దేశంలో సోలార్ విద్యుదుత్పాదన సామర్థ్యం 2.82 గిగావాట్లుగానే ఉండగా, పదేళ్లలో 100 గిగావాట్లను చేరుకోవడం విశేషం. 2025 జనవరి 31 నాటికి స్థాపిత సోలార్ సామర్థ్యం 100.33 గిగావాట్లు అయితే, మరో 84.10 గిగావాట్ల సామర్థ్యం ఏర్పాటు దశలో ఉంది. మరో 47.49 గిగావాట్లు టెండర్ దశలో ఉండడం గమనార్హం. కేవలం 2024లోనే 24.5 గిగావాట్ల సామర్థ్యం కొత్తగా అందుబాటులోకి వచ్చింది. మరోవైపు 2014 నాటికి దేశంలో కేవలం 2 గిగావాట్ల సోలార్ మాడ్యూళ్ల తయారీ సామర్థ్యం ఉంటే, 2024 నాటికి 60 గిగావాట్లకు చేరుకుంది.



# తండ్రికి తగ్గ తనయ..

## వేలకోట్ల కంపెనీలో కీలక వ్యక్తి: ఎవరీ నీలిమా?

వ్యాపార రంగంలో కేవలం తండ్రులు మాత్రమే కాదు, తండ్రులకు తగ్గ కుమార్తెలు కూడా ఉన్నారు. ఇలాంటి కోవకు చెందిన వారిలో ఒకరు హైదరాబాద్‌లో అత్యంత ధనవంతుడైన డాక్టర్ మురళీ కె. దివి కుమార్తె.. 'నీలిమా ప్రసాద్ దివి'. ఈమె గురించి మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.

ప్రపంచంలోనే అతిపెద్ద జెనరిక్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాల తయారీదారులలో ఒకటైన 'దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్' విజయంలో కీలక పాత్ర పోషించిన వారిలో చెప్పుకోదగ్గ వ్యక్తి నీలిమా. ఈమె 2012లో తండ్రి స్థాపించిన కంపెనీలో చేరి.. దాని ఉన్నతికి ఎంతో కృషి చేశారు. దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీలు చేరడానికి ముందే.. నీలిమాకు మెటీరియల్ రిక్వైర్మెంట్, ఫైనాన్సింగ్ అండ్ ఆసీకాంటింగ్ వంటి వాటిలో సుమారు ఐదు సంవత్సరాల అనుభవం ఉంది. ప్రస్తుతం కంపెనీలో మెటీరియల్ సోర్సింగ్, ప్రొక్యూర్‌మెంట్, కార్పొరేట్ ఫైనాన్స్, ఇన్వెస్టర్ రిలేషన్స్ వంటి కీలక రంగాలను పర్యవేక్షిస్తోంది. 'దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్'ను నీలిమా తండ్రి డాక్టర్ మురళీ కె. దివి స్థాపించారు. ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.63 లక్షల కోట్ల కంటే ఎక్కువ. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. కంపెనీ వ్యవస్థాపకుడు %డ% మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ దివి, భారతదేశంలోని అత్యంత సంపన్న ఫార్మా బిలియనీర్లలో ఒకరు. వీరి నికర విలువ 10.1 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువని అంచనా. నీలిమా ప్రసాద్ దివి.. గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. యూకేలోని గ్లాస్గో యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ ఫైనాన్స్‌లో మరొక మాస్టర్స్ డిగ్రీని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఈమె కంపెనీలో కీలక బాధ్యతలను చూస్తూనే.. 'దివి ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్'కు మేనేజింగ్ ట్రస్టీగా పనిచేస్తున్నారు. మొత్తం మీద తండ్రికి తగ్గ తనయగా వ్యాపారరంగంలో నీలిమా ముందుకు సాగుతోంది.




# సరికొత్త ఫీచర్లతో యాక్టివా 7జీ

భారతదేశంలో అధిక ప్రజాదరణ పొందిన 'హోండా యాక్టివా' స్కూటర్.. '7జీ' వెర్షన్‌లో లాంచ్ కావడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే 6జీ వెర్షన్‌లో అమ్మకానికి ఉన్న ఈ స్కూటర్.. త్వరలోనే మరిన్ని ఆధునిక హంగులతో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది కూడా గొప్ప సేల్స్ పొందే అవకాశం ఉందని సమాచారం.

కస్టమర్ల ఊహలకు లేదా అంచనాలను 7జీ యాక్టివా దగ్గరగా ఉంటుందని సమాచారం. ఇందులో బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన ఫుల్లీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉండే అవకాశం ఉంటుంది. ఇది రైడర్‌ల అవసరమైన సమాచారాన్ని వీక్షించడానికి మాత్రమే కాకుండా.. స్మార్ట్‌ఫోన్‌ను యాక్సెస్ చేయడానికి కూడా అనుమతిస్తుంది. దీని ద్వారా నావిగేషన్, కాల్ అలర్ట్‌లు, మ్యూజిక్ కంట్రోల్స్ వంటి మెరుగైన ఫీచర్‌లు డాష్‌బోర్డ్‌లో కనిపిస్తాయి.

కంపెనీ 7జీ యాక్టివాకు సంబంధించిన చాలా వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. కానీ ఇది 109.51 సీసీ సింగిల్ సిలిండర్ బీఎస్6 ఫ్యూయల్-ఇంజెక్టెడ్ ఇంజిన్ పొందుతుందని సమాచారం. ఇది 7.79 పీఎస్ పవర్, 8.84 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. ఈ స్కూటర్ 68 కిమీ/లీ మైలేజ్ అందిస్తుంది. హోండా యాక్టివా 7జీ స్కూటర్.. కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్స్ లేదా యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్స్ వంటి సేఫ్టీ ఫీచర్లతో పాటు.. స్టాండర్డ్ లేదా ఆప్షనల్ అప్‌గ్రేడ్స్ పొందే అవకాశం ఉందని సమాచారం. వీటితోపాటు ఇందులో జియో-ఫెన్సింగ్ ఫీచర్ వంటి లేటెస్ట్ టెక్నాలజీ కూడా ఉండే అవకాశం ఉంది. ఈ స్కూటర్ ఎప్పుడు లాంచ్ అవుతుంది? ధర ఎంత ఉంటుందనే వివరాలను కూడా కంపెనీ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.



# ఐఆర్‌సీటీసీ టికెట్ ధరలలో తేడా: రైల్వే మంత్రి

ఐఆర్‌సీటీసీ టికెట్ ధరలలో వ్యత్యాసాల గురించి శివసేన (యుబిటి) రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నలు లేవనెత్తారు. దీనికి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు. ఇంతకీ ఐఆర్‌సీటీసీ టికెట్ ధరలలో వ్యత్యాసం ఉండటానికి కారణం ఏమిటనే విషయాలు ఇక్కడ చూసేద్దాం..

ఐఆర్‌సీటీసీ ద్వారా ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులు.. సౌలభ్య రుసుము, లావాదేవీ ఛార్జీల కారణంగా రైల్వే కౌంటర్లలో భౌతికంగా కొనుగోలు చేసే వారి కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఆన్‌లైన్ టికెటింగ్ సౌకర్యాన్ని అందించడానికి ఐఆర్‌సీటీసీ గణనీయమైన ఖర్చును భరిస్తుంది. అయితే టికెటింగ్ మౌలిక సదుపాయాల నిర్వహణ, అప్‌గ్రేడేషన్ వంటి వాటికి అయ్యే ఖర్చును తగ్గించడానికి.. సౌకర్య రుసుమును వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా.. కస్టమర్లు బ్యాంకులకు లావాదేవీ ఛార్జీలను కూడా చెల్లిస్తారనే విషయాన్ని కూడా వెల్లడించారు.

ఐఆర్‌సీటీసీ అందించే ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ సౌకర్యం అనేది ప్రయాణీకులకు చాలా ఉపయోగకరం. ప్రస్తుతం చాలా మంది ముందుగా రిజర్వ్ చేసుకోవాలనుకునే వారిలో 80 శాతానికి పైగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారని వైష్ణవ్ అన్నారు.

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఆన్‌లైన్‌లో టికెట్స్ బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందించిన తరువాత.. టికెట్స్ కోసం ప్రత్యేకంగా కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరాన్ని నిరోధించింది. తద్వారా వారికి రవాణా కౌంటర్లకు వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు మాత్రమే కాకుండా సమయం కూడా తగ్గిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ విషయాలను రౌత్ తప్పకుండా తెలుసుకోవాలనుకున్నారు.

హైడ్రోజన్ రైళ్లను నిర్మించడానికి సంబంధించిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ.. దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేయడానికి రైల్వేస్ అత్యాధునిక ప్రాజెక్టును చేపట్టాయని, ఇది ప్రపంచంలోనే అతి పొడవైన.. అత్యధిక శక్తితో నడిచే హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఉంటుందని అన్నారు.



# ఖైదీలో..?

ప్రముఖ నటుడు కమల్‌హాసన్ 'ఖైదీ 2' సినిమాలో నటించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి తమిళ చిత్ర వర్గాలు. కార్తీ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ 'ఖైదీ'. 2019లో తెలుగు, తమిళ భాషల్లో విడుదలై ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'ఖైదీ 2' రూపొందనుంది. ఈ మూవీలోనూ కార్తీ హీరోగా నటించనుండగా లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించనున్నారు.

కాగా ఈ సీక్వెల్‌లో కమల్‌హాసన్ కీలక పాత్రలో కనిపించనున్నారని టాక్. కమల్‌హాసన్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో వచ్చిన 'విక్రమ్' (2022) సినిమా సూపర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ మూవీ అప్పుడు వీరిద్దరి మధ్య మంచి బాండింగ్ కుదిరింది. దీంతో 'ఖైదీ 2'లోని ఓ కీలక పాత్ర చేయాలని కమల్‌ని లోకేశ్ అడగడం.. ఆ పాత్ర కూడా ఆయనకు బాగా నచ్చడంతో చేసేందుకు కమల్ ఓకే అన్నారని తమిళ సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. త్వరలో ఈ చిత్రం ఆరంభం కానుంది.



# రిలేషన్‌షిప్‌లో కృతి సనన్..

ఆదిపురుష్ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ కృతిసనన్. ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలకే పరిమితమైంది. గతేడాది ఎక్కువగా బాలీవుడ్‌లో పలు చిత్రాలతోనే మెప్పించింది. అయితే ఇటీవల ఎక్కువగా విదేశాల్లో చిల్ అవుతూ కనిపించింది. అంతేకాకుండా ఓ వ్యాపారవేత్తలో ఈ ముద్దుగుమ్మ డేటింగ్‌లో ఉన్నట్లు రూమర్స్ వినిపించాయి. గతంలో చాలాసార్లు అతనితో కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూనే ఉంది. గతంలో అతని బర్త్ డే సందర్భంగా కృతిసనన్ ఫోటోలను పోస్ట్ చేయడంతో మరోసారి వార్తల్లో నిలిచింది. డిన్నర్‌కు వెళ్తూ.. తాజాగా మరోసారి తన భాయ్‌ఫ్రెండ్‌గా భావిస్తోన్న యూకేకు చెందిన వ్యాపారవేత్త కబీర్ దహియాతో కలిసి జంటగా కనిపించింది. ముంబయిలోని ఓ రెస్టారెంట్‌లో డిన్నర్‌కు వెళ్తూ జంటగా కనిపించారు. వీరిద్దరితో పాటు కృతి సనన్ సోదరి నుపుర్ సనన్ కూడా వెంటే ఉన్నారు. అయితే కృతి మాత్రం ఫ్యాన్స్‌కు కనిపించకుండా ముఖానికి మాస్క్ ధరించి కనిపించింది. దీంతో వీరిద్దరిపై మరోసారి నెట్టింట చర్చ మొదలైంది. ఎక్కడ చూసినా జంటగానే కనిపిస్తుండడంతో డేటింగ్ ఖాయమనే అంటున్నారు నెటిజన్స్. అంతేకాకుండా గతేడాది వీరిద్దరు కలిసి గ్రీస్‌కు పర్యటనకు వెళ్లారు. అక్కడే వీరిద్దరూ కలిసి పార్టీ చేసుకుంటున్న ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిచ్చాయి. ఆ తర్వాత క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను కలిసి జరుపుకున్నారు. తాజాగా మరోసారి జంటగా కనిపించడంతో ఈ జంట రిలేషన్‌లో ఉన్నారని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వీరిద్దరు తమ రిలేషన్ గురించి ఇప్పటివరకు ఎక్కడా కూడా నోరు విప్పలేదు. ఇక కృతి సనన్ సినిమాల విషయానికొస్తే చివరిసారిగా నెట్‌ఫ్లిక్స్ చిత్రం దో పట్టీలో కనిపించింది. అంతేకాకుండా గతేడాది క్రూ సినిమాలోనూ నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది ముద్దుగుమ్మ.

కాగా.. కబీర్ దహియా వరల్డ్‌వైడ్ ఏవియేషన్ అండ్ టూరిజం లిమిటెడ్ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. యూకే-ఆధారిత ట్రావెల్ ఏజెన్సీ అయిన సౌతాల్ ట్రావెల్ యజమాని కుల్జిందర్ బహియా కుమారుడే కబీర్ దహియా.

# హిట్ సాంగ్‌ను సరికొత్తగా వినిపించిన ఏఆర్ రెహమాన్, అంతర్జాతీయ సింగర్



లండన్‌కు చెందిన పాప్ సింగర్ ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ షీరాన్ చెన్నైలో తన పాటలతో మెప్పించారు. చెన్నై నందనం మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో తన పాటలతో అభిమానులను మెప్పించారు. సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్‌తో 'ఊర్వశి.. ఊర్వశి.. టేక్ ఇట్ ఈజీ ఊర్వశి..' అనే పాటతో ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపారు. పదకొండేళ్ల వయసు నుంచే పాటలు రాయడంతో పాటు పాడటం కూడా ఆయన ప్రారంభించాడు. యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఆయన సాంగ్స్‌కు దక్కుతుంటాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఆయన అభిమానులు ఉన్నారు. చెన్నైలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీగా అభిమానులు పాల్గొన్నారు. ఈ సంగీత కచేరిలో ఎడ్ షీరాన్ కు సంబంధించిన టాప్ సాంగ్స్ ఆలపించారు. తనకు ప్రపంచ ప్రసిద్ధ గ్రామీ అవార్డు తెచ్చిపెట్టిన 'షేప్ ఆఫ్ యు' పాటను పాడుతూ ఉండగ సడెన్‌గా వేదికపైకి ఏఆర్ రెహమాన్ ఎంట్రీ ఇచ్చారు. ఆ సమయంలో అభిమానుల్లో మరింత ఉత్సాహం కనిపించింది. 1994లో విడుదలైన ప్రేమికుడు చిత్రం నుంచి 'ఊర్వశి.. ఊర్వశి.. టేక్ ఇట్ ఈజీ ఊర్వశి..' అనే పాట పాడుతూ వేదికపైకి రెహమాన్ చేరుకున్నారు. అభిమానుల కేరింతల మధ్య ఆ సమయంలో ఎడ్ షీరాన్ కూడా ఆ పాటకు తన గొంతు కలిపారు. దీన్ని ఊహించని అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వీరిద్దరూ కొత్త తరహా రీమిక్స్ సంగీతాన్ని ప్రజలకు అందించారు. ఈ రీమిక్స్ సంగీతాన్ని నెటిజన్లు మరికొన్ని రోజులు ఉపయోగించనున్నారు.




# 'సూర్య' రెట్రో తెలుగు టీజర్

తమిళ స్టార్ హీరో సూర్య కొత్త సినిమా 'రెట్రో' నుంచి తాజాగా తెలుగు టీజర్ విడుదలైంది. గతేడాది కంగువ సినిమాతో అభిమానులను నిరాశ పరిచిన సూర్య.. ఇప్పుడు ప్రేమ, యాక్షన్ అంశాలతో తన కొత్త సినిమాను తెరకెక్కిస్తున్నారు. పూజా హెగ్డేతో సూర్య జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కించారు. భారీ బడ్జెట్‌తో 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మించాయి. మే 1న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది. కార్తిక్ సుబ్బరాజు సినిమాలన్నీ సమ్‌థింగ్ డిఫరెంట్ అనేలా ఉంటాయి. సూర్యతో చేసిన 'రెట్రో' టీజర్ చూస్తుంటే హిట్ కళ కనిపిస్తోంది. ఒకవేళ ఇది సక్సెస్ అయితే సూర్యకి హీరోగా కమ్ బ్యాక్ దొరుకుతుంది. ఎందుకంటే గత మూడేళ్లుగా 'కంగువ' కోసం పనిచేశారు. కానీ ఫలితం అనుకున్నట్లు రాలేదు. ఇప్పుడు 'రెట్రో' హిట్ కావడం అనేది సూర్య కెరీర్‌కి చాలా కీలకం.

# కొంతమందిని నమ్మా..

## డబ్బులు కూడా పోగొట్టుకున్నా: తమన్



టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ తమన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన తమన్ తన కెరీర్ గురించి మాట్లాడారు. కొందరిని నమ్మి తాను కూడా మోసపోయానని వెల్లడించారు. తన సినీ కెరీర్‌లో ఇప్పటి వరకు చాలా విషయాలు నేర్చుకున్నానని వెల్లడించారు. మన జీవితంలో చాలామందిని నమ్ముతామని.. కానీ ఏదో ఒక సమయంలో మోసపోతామని తెలిపారు. నా జీవితంలో కూడా అలాంటి అనుభవం ఎదురైందని అన్నారు. చాలావరకు డబ్బులు పోగొట్టుకున్నానని తమన్ వెల్లడించారు.

తమన్ మాట్లాడుతూ.. ' నా కెరీర్ నాకు జీవిత పాఠాలు చాలా నేర్పింది. కొందరిని నమ్మి చాలా డబ్బులు కూజా పోగొట్టుకున్నా. నేను నమ్మడం వల్లే నన్ను మోసం చేశారు. మనలో చాలామందికి ఇలాంటి అనుభవం ఎదురై ఉంటుంది. చిన్నప్పటి నుంచి నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పనిలో ఒత్తిడికి గురైనప్పుడు వెంటనే గ్రౌండ్‌లోకి అడుగుపెడతా. మాకంటూ ఒక స్పెషల్ టీమ్ ఉండాలని భావించేవాడిని. స్టార్ క్రికెటర్లు ఆడిన మైదానంలో ఆడాలనేది నా కోరిక. సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌లో భాగం కావడంతో ఆ బాధ కూడా తీరిపోయింది' అని అన్నారు. కాగా.. రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్‌కు ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు.

# 14 ఏళ్ల తరువాత మళ్లీ ఇక్కడకు వచ్చాను

నటుడు రజనీకాంత్ ఆధ్యాత్మికత బాటపట్టి చాలా కాలమైన విషయం తెలిసిందే. ఒక పక్క షూటింగ్‌లతో బిజీగా ఉన్నా, కాళీ సమయాల్లో ఆధ్యాత్మికత చింతనతో హిమాలయాలకు వెళ్లి అక్కడ ధ్యానం, యోగా వంటివి చేసి నూతనోత్సాహంతో తిరిగి వస్తుంటారు. అలా ప్రతి చిత్ర షూటింగ్ పూర్తి అయిన తరువాత రజనీకాంత్ హిమాలయాలకు వెళ్లి రావడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ప్రస్తుతం కూలీ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ చిత్ర షూటింగ్ గ్యాప్‌లో ఇటీవల జార్కండ్‌లోని 'యోగా సత్సంగ సొసైటీ రాంజీ' ఆశ్రమానికి వెళ్లి అక్కడ ఒక వారం గడిపి వచ్చారు.



అక్కడ రజనీకాంత్ అనుభవాలను రాంజీ ఆశ్రమం గురించి మీడియాకు విడుదల చేసింది. అందులో రజనీకాంత్ పేర్కొంటూ 'వైఎస్ఎస్ రాంజీ ఆశ్రమానికి తాను ఇప్పటికి 3 సార్లు వెళ్లి వచ్చాను. పరమహంస యోగానందా జీ గదిలో కూర్చుని యోగా చేసే భాగ్యం నాకు దక్కింది. ఆ అనుభవాన్ని మాటల్లో వ్యక్తం చేయలేను. 14 ఏళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు ఈ ఆశ్రమానికి వచ్చాను. ఇకపై ప్రతి ఏడాది ఈ ఆశ్రమానికి వచ్చి ఒక వారం రోజుల పాటు ఉండాలని నిర్ణయించుకున్నాను. నేను చాలా వైడ్‌గా ఉన్నట్లు నాకే అనిపిస్తోంది. అందుకు కారణం నేను క్రియా యోగా చేయడమే. 2002లో నుంచి నేను క్రియా యోగా చేస్తున్నాను. ఆరంభ దశలో నాకెలాంటి మార్పు కనిపించలేదు. అయితే 12 ఏళ్ల తరువాత ఆ యోగా వల్ల కలిగిన మార్పును గ్రహించాను. నాలో చాలా ప్రశాంతత, మనశాంతి ఏర్పడింది. క్రియా యోగా శక్తి ఏమిటన్నది దాన్ని గురించి తెలిసిన వారికే అర్థం అవుతుంది. ఇది ఒక పరమ రహస్యం. దీన్ని అందరూ ఉపయోగించుకోవాలంటే ఆ యోగాలో మంచి గురువును కనుగొనాలి. ఆ తరువాత వారిని మనం విడిచి పెట్టినా, వారు మనల్ని వదలరు అని నటుడు రజనీకాంత్ పేర్కొన్నారు. ఈ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.



# సెమీస్ చేరే జట్లు ఇవే: షోయబ్ అక్తర్




చాంపియన్స్ ట్రోఫీ-2025 నేపథ్యంలో పాకిస్తాన్ దిగ్గజ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ ఐసీసీ టోర్నీలో ఈసారి మూడు ఆసియా దేశాలు సెమీ ఫైనల్ చేరతాయని అంచనా వేశాడు. అదే విధంగా.. మరోసారి 2017 నాటి ఫైనలిస్టులే టైటిల్ కోసం హొరాహొరీ తలపడటం ఖాయమని జోస్యం చెప్పాడు.

కాగా ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్- దుబాయ్ వేదికలుగా చాంపియన్స్ ట్రోఫీ మొదలుకానుంది. అయితే, ఈ ప్రతిష్టాత్మక వన్డే టోర్నమెంట్‌లో టీమిండియా తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లోనే ఆడనుంది.

### రెండు గ్రూపులు

ఇక ఈ మెగా ఈవెంట్‌కు డిఫెండింగ్ చాంపియన్ హోదాలో పాకిస్తాన్ నేరుగా అర్హత సాధించగా.. వన్డే వరల్డ్‌కప్-2023లో సత్తా చాటిన ఆస్ట్రేలియా, భారత్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్ తమ ప్రదర్శన ఆధారంగా బెర్తులు ఖరారు చేసుకున్నాయి.

### ఆసీస్ లేదు.. మూడు ఆసియా దేశాలు

ఇక ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-'ఎ'లో దాయాదులు భారత్, పాకిస్తాన్‌తో పాటు న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉండగా.. గ్రూప్-'బి'లో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, అఫ్గనిస్తాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్‌పాకిస్తాన్‌తో మాట్లాడిన పాక్ మాజీ ఫాస్ట్‌బౌలర్ షోయబ్ అక్తర్.. సెమీస్ చేరే మూడు జట్లను అంచనా వేశాడు. "చాంపియన్స్ ట్రోఫీ-2025లో పాకిస్తాన్, ఇండియాతో పాటు అఫ్గనిస్తాన్ ఈసారి టాప్-4కు చేరుతుంది" అని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ అన్నాడు. అయితే, నాలుగో జట్టుగా వన్డే వరల్డ్‌కప్-2023 విజేత ఆస్ట్రేలియా ఉంటుందన్న మెజారిటీ విశ్లేషకుల అభిప్రాయాల నడుమ అక్తర్ మాత్రం ఆ పేరును విస్మరించి.. కేవలం మూడు పేర్లే చెప్పడం గమనార్హం

### ఈసారి పాక్‌దే పైచేయి

ఇక ఈసారి భారత్- పాకిస్తాన్ మ్యాచ్‌లో తమ జట్టే పైచేయి సాధిస్తుందని షోయబ్ అక్తర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. "ఫిబ్రవరి 23న పాకిస్తాన్ టీమిండియాను ఓడిస్తుందని ఆశిస్తున్నాను. ఈ రెండూ ఈసారి కూడా ఫైనల్ చేరతాయి"అని జోస్యం చెప్పాడు. కాగా 2017లో ఆఖరిసారిగా చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించగా.. నాడు టైటిల్ కోసం భారత్- పాకిస్తాన్ తలపడ్డాయి.

### అఫ్గనిస్తాన్ జట్టు ఫేవరెట్.. ఎందుకంటే

అయితే, ఆ మ్యాచ్‌లో టీమిండియాను ఓడించి పాక్ జట్టు ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. అక్తర్ చెప్పినట్లు ఈసారి అఫ్గనిస్తాన్ జట్టు సెమీస్ ఫేవరెట్లలో ఒకటిగా ఉందనడంలో సందేహం లేదు. భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్-2023లో తొలిసారి పాకిస్తాన్‌ను ఓడించి చరిత్ర సృష్టించిన అఫ్గన్.. లీగ్ దశలో ఆస్ట్రేలియాకు కూడా గట్టిపోటీనిచ్చింది.




# బుమ్రా ఫిట్‌గా ఉన్నాడా!

## నేడు బీసీసీఐ వైద్య బృందం నివేదిక

ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీలో భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడే అవకాశాలపై సందిగ్ధత వీడనుంది. వెన్ను నొప్పికి చికిత్స తీసుకుంటూ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో ఉన్న బుమ్రా ఫిట్‌నెస్‌పై నేడు స్పష్టత రానుంది. అతనికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం శనివారం బీసీసీఐకి తమ నివేదికను అందజేస్తుంది. ఇందులో బుమ్రా గాయం తీవ్రత, చికిత్సతో పాటు మ్యాచ్ ఫిట్‌నెస్‌కు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయి.

ప్రస్తుతానికి భారత పేసర్ బెంగళూరులోనే ఉండనున్నాడు. నివేదికను అందుకున్న తర్వాత బోర్డు అధికారులు బుమ్రాను ఆడించే విషయంపై భారత టీమ్ మేనేజ్‌మెంట్‌తో చర్చించే అవకాశం ఉంది. జనవరిలో సిడ్నీ టెస్టు అనంతరం ఆస్ట్రేలియా నుంచి తిరిగొచ్చిన తర్వాత బుమ్రా గాయానికి స్కానింగ్ తీశారు. వెన్ను నొప్పి కారణంగానే ఆ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌కు దిగలేదు.

నాడు ఆ రిపోర్టులను న్యూజిలాండ్‌కు చెందిన ప్రముఖ క్రీడా వైద్యుడు డాక్టర్ రోవన్ షూటెన్‌కు చూపించారు. అతని పర్యవేక్షణలోనే చికిత్స కొనసాగింది కాబట్టి ఇప్పుడు కూడా రోవన్ అభిప్రాయం కీలకం కానుంది. చాంపియన్స్ ట్రోఫీ కోసం ఇప్పటికే ప్రకటించిన జట్టులో మార్పులు చేసుకునేందుకు ఈ నెల 12 వరకు గడువు ఉంది. బుమ్రా పూర్తిగా కోలుకోకపోతే అతని స్థానంలో భారత జట్టు స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి లేదా పేసర్ హర్షిత్ రాణాలలో ఒకరిని ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సంయుక్త కార్యదర్శి పదవి కోసం ఆసక్తికర పోటీ సాగుతోంది. బోర్డులో ఇప్పటికే తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న ముగ్గురు సీనియర్ సభ్యులు ఈ పదవిపై ఆసక్తి చూపిస్తున్నారు. అవిషేక్ దాల్మియా (బెంగాల్ సంఘం), రోహన్ జైట్లీ (ఢిల్లీ సంఘం), సంజయ్ నాయక్ (ముంబై సంఘం)లలో ఒకరికి ఈ అవకాశం దక్కనుంది.

అయితే కార్యదర్శి, కోశాధికారి ఎంపిక తరహాలోనే ఈ పదవికి కూడా ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు బోర్డు ప్రయత్నిస్తోంది. నిబంధనల ప్రకారం సంయుక్త కార్యదర్శి ఎంపిక కోసం మార్చి 1న ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం) నిర్వహించనుంది. దీనికి సంబంధించి అన్ని రాష్ట్ర సంఘాలకు నోటీసులు పంపించారు. ఇప్పటి వరకు సంయుక్త కార్యదర్శిగా ఉన్న దేవ్‌జిత్ సైకియా కార్యదర్శిగా ఎన్నిక కావడంతో ఈ పదవికి ఖాళీ ఏర్పడింది.




## తైక్వాండోలో హర్షప్రదకు రజతం...
# వరుణ్‌కు కాంస్యం

డెహ్రాడూన్: 38వ జాతీయ క్రీడల్లో శుక్రవారం తెలంగాణ ఖాతాలో ఒక పతకం... ఆంధ్రప్రదేశ్ ఖాతాలో ఒక పతకం చేరాయి. మహిళల తైక్వాండో (క్యోరుగి) అండర్%-%73 కేటగిరీలో తెలంగాణకు చెందిన పాయం హర్షప్రద రజత పతకం సొంతం చేసుకుంది. ఫైనల్లో హర్షప్రద 0%-%2 తేడాతో ఇతిషా దాస్ (చండీగఢ్) చేతిలో పరాజయం పాలైంది.

ప్రస్తుతం తెలంగాణ ఆరు పతకాలతో (1 స్వర్ణం, 1 రజతం, 4 కాంస్యాలు) 28వ స్థానంలో ఉంది. మరోవైపు పురుషుల తైక్వాండో అండర్%-%68 కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టి.వరుణ్ కాంస్య పతకం గెలిచాడు. సెమీఫైనల్లో వరుణ్ 0%-%2తో మహేంద్ర పరిహార్ (ఉత్తరాఖండ్) చేతిలో ఓడిపోయాడు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 10 పతకాలతో (4 స్వర్ణాలు, 1 రజతం, 5 కాంస్యాలు) 18వ స్థానంలో ఉంది.

రెండు గంటలపాటు సాగిన ఈ మ్యాచ్‌లో మాయ ఐదు ఏస్‌లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్ చేసింది. స్పెయిన్‌లోని రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మాయ నేడు జరిగే సెమీఫైనల్లో ప్రపంచ 117వ ర్యాంకర్ జిల్ టెచ్‌మన్ (స్విట్జర్లాండ్)తో తలపడుతుంది.

భారత మూడో ర్యాంకర్, తెలంగాణకు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం ఈ టోర్నీలో ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో రష్మిక 2%-6, 2-%6తో జిల్ టెచ్‌మన్ చేతిలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్లో ఓటమి పాలైన రష్మికకు 3,450 డాలర్ల (రూ. 3 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 27 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

రాజస్తాన్ రాయల్స్ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా బహుతులే

జైపూర్: భారత మాజీ లెగ్‌స్పిన్నర్ సాయిరాజ్ బహుతులే ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ జట్టుతో మరోసారి జత కట్టనున్నాడు. టీమ్ స్పిన్ బౌలింగ్ కోచ్‌గా బహుతులేను మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. ప్రస్తుతం జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) కోచ్‌లలో ఒకడిగా ఉన్న బహుతులే 2018%-%21 మధ్య కాలంలో కూడా రాజస్తాన్ రాయల్స్ సహాయక సిబ్బందిలో భాగంగా ఉన్నాడు.

టీమ్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, బౌలింగ్ కోచ్ షేన్ బాండ్‌లతో కలిసి అతను పని చేస్తాడు. భారత జట్టు హెడ్ కోచ్‌గా ద్రవిడ్ ఉన్న సమయంలో రెండు వేర్వేరు సిరీస్‌లలో బహుతులే కోచింగ్ బృందంలో ఉన్నాడు. బహుతులే భారత్ తరఫున 2 టెస్టులు, 8 వన్డేలు ఆడి 5 వికెట్లు తీశాడు.

# 'హ్యాట్రిక్' టైటిల్‌పై సన్‌రైజర్స్ గురి

భారత్‌కు చెందిన సన్‌రైజర్స్ యాజమాన్యంలోని ఈస్టర్న్ కేప్ జట్టు దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో 'హ్యాట్రిక్' టైటిల్‌పై కన్నేసింది. 'ఎస్‌ఏ20' పేరిట జరుగుతున్న ఈ టోర్నీలో రెండుసార్లు చాంపియన్ అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ టీమ్ వరుసగా మూడోసారి ఫైనల్స్‌కు అర్హత పొందింది. భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి దాటాక ముగిసిన రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ 8 వికెట్ల తేడాతో పార్ల్ రాయల్స్‌పై జయభేరి మోగించింది. 2023, 2024 సీజన్లలో సన్‌రైజర్స్ జట్టే టైటిల్స్‌ను గెలుచుకుంది.




రెండో క్వాలిఫయర్‌లో మొదట రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. రూబిన్ హెర్మన్ (53 బంతుల్లో 81 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 3 సిక్స్‌లు), ప్రిటోరియస్ (41 బంతుల్లో 59బీ 8 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. సన్‌రైజర్స్ బౌలర్లు క్రెయిగ్ ఓవర్టన్, జాన్సెన్, ఒటెనీల్, మార్క్‌రమ్ తలా ఒక వికెట్ తీశారు. తర్వాత సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ 19.2 ఓవర్లలో రెండే వికెట్లు కోల్పోయి 177 పరుగులు చేసి గెలిచింది. టోని డి జోర్జి (49 బంతుల్లో 78బీ 11 ఫోర్లు, 2 సిక్స్‌లు), హర్మాన్ (48 బంతుల్లో 69 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) రెండో వికెట్‌కు 111 పరుగులు జోడించి జట్టును సులువుగా లక్ష్యానికి చేర్చారు. ఎలిమినేటర్ మ్యాచ్ లో జొబర్గ్ సూపర్‌కింగ్స్‌ను ఓడించిన 24 గంటలకే మరో ప్లేఆఫ్స్ మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ నెగ్గి టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. నేడు జరిగే ఫైనల్లో భారత్‌కు చెందిన ముంబై ఇండియన్స్ యాజమాన్యంలోని ఎంఐ కేప్‌టౌన్‌తో తలపడుతుంది. తొలి క్వాలిఫయర్‌లో అఫ్గాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ నేతృత్వంలోని కేప్‌టౌన్ జట్టు 39 పరుగుల తేడాతో పార్ల్ రాయల్స్‌పై గెలిచింది.

## నాడు కనక వర్షం.. నేడు వజ్రపు ఉంగరాలు..
# రోహిత్ సేనకు కానుకలు

టీమిండియా ఆటగాళ్లకు భారత క్రికెట్ నియంత్రణ మండలిఅరుదైన కానుకలు అందించింది. టీ20 ప్రపంచకప్-2024లో విజేతగా నిలిచిన భారత జట్టులోని సభ్యులకు వజ్రపుటుంగరాలు ప్రదానం చేసింది. ఉంగరాల పైభాగంలో అశోక్ చక్ర గుర్తుతో పాటు.. సైడ్‌లో ఆటగాళ్ల జెర్సీ నంబర్ వచ్చేలా ప్రత్యేకంగా వీటిని తీర్చిదిద్దారు.

### ఈసారి ప్రత్యేకమైన కానుకలు

అంతేకాదు.. ఈ మెగా టోర్నీలో ఆఖరి వరకు అజేయంగా నిలిచిన జట్టు జైత్రయాత్రకు గుర్తుగా విజయాల సంఖ్యను కూడా ఈ డిజైన్‌లో చేర్చారు. ఇటీవల నమన్ అవార్డుల వేడుక సందర్భంగా రోహిత్ సేనకు ఈ వజ్రపు ఉంగరాలను బోర్డు ఆటగాళ్లకు అందజేసింది. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్‌గా మారింది.

"టీ20 ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్న టీమిండియా ఆటగాళ్లను చాంపియన్స్ రింగ్‌తో సత్కరిస్తున్నాం. వజ్రాలు శాశ్వతమే కావచ్చు. అయితే, కోట్లాది మంది హృదయాల్లో వీరు సంపాదించిన స్థానం మాత్రం ఎన్నటికీ చెక్కుచెదరదు. అలాగే ఈ ఉంగరం కూడా అందమైన జ్ఞాపకంగా మిగిలిపోతుంది" అని బీసీసీఐ పేర్కొంది.

కాగా అమెరికా- వెస్టిండీస్ వేదికలుగా గతేడాది పొట్టి ప్రపంచకప్ టోర్నీ జరిగిన విషయం తెలిసిందే. లీగ్ దశలో ప్రతి మ్యాచ్ గెలిచిన రోహిత్ సేన.. సౌతాఫ్రికాతో ఫైనల్లోనూ జయభేరి మోగించింది. ఆఖరి ఓవర్ వరకు నరాలు తెగే ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఏడు పరుగుల స్వల్ప తేడాతో గెలిచి.. ట్రోఫీని దక్కించుకుంది.తద్వారా దాదాపు పదకొండేళ్ల విరామం తర్వాత మరోసారి



టీమిండియా ఖాతాలో ఐసీసీ టైటిల్ చేరింది. అదే విధంగా.. ఓవరాల్‌గా ఐదో ట్రోఫీ భారత్ కైవసమైంది. 1983లో కపిల్ దేవ్ సారథ్యంలో తొట్టతొలి ప్రపంచకప్(వన్డే) గెలిచిన టీమిండియా.. 2007లో మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో టీ20 ప్రపంచకప్ సొంతం చేసుకుంది.

ఆ తర్వాత మళ్లీ ధోని నాయకత్వంలోనే 2011 వన్డే వరల్డ్‌కప్, 2013 చాంపియన్స్ ట్రోఫీని భారత్ దక్కించుకుంది. ఇక గతేడాది రోహిత్ శర్మ కూడా ఈ ఐసీసీ విన్నింగ్ కెప్టెన్ల జాబితాలో చేరిపోయాడు.

ఇక టీ20 ప్రపంచకప్-2024లో గెలిచిన అనంతరం బీసీసీఐ రోహిత్ సేనకు అత్యంత భారీ నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. కళ్లు చెదిరే రీతిలో ఏకంగా రూ. 125 కోట్ల క్యాష్ ప్రైజ్‌ను కానుకగా ఇచ్చింది. నాడు ఇలా ఆటగాళ్లపై కనకవర్షం కురిపించిన బోర్డు.. తాజాగా వజ్రపు ఉంగరాలతో మరోసారి ఘనంగా సత్కరించింది.